నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 10 మార్చి 2025 పేజీలు 8

# ఎమ్మెల్సీగా బిటి నాయుడుకు మరో చాన్స్

➲ అధిష్టానం బిటి నాయుడు వైపే మొగ్గు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల పేరును ఖరారు చేసిన నేపథ్యంలో సిట్టింగ్ ఎమ్మెల్సీ బిటి నాయుడుకు మరోసారి చాన్స్‌ను ఇస్తూ అభ్యర్థిగా ప్రకటించింది. బిటి నాయుడు ప్రస్తుతం ఎమ్మెల్యేల కోటా కింద ఎమ్మెల్సీగా కొనసాగుతున్నప్పటికీ మరోసారి అధిష్టానం ఆయన వైపు మొగ్గు చూపి టికెట్‌ను మరలా ఇచ్చారు. ఎమ్మెల్సీగా ఉంటూనే టిడిపి జిల్లా అధ్యక్షుడిగా బిటి నాయుడు పని చేశారు. ఎన్నికల నేపథ్యంలో టిడిపి జిల్లా అధ్యక్షుడిగా బిటి నాయుడును తొలగించి తిక్కారెడ్డికి జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. బిటి నాయుడుకు మరోసారి ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వడం పట్ల వాల్మీకులను హక్కున చేర్చుకునే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని వినికిడి. జిల్లా నుంచి అనేక మంది ఆశావాహులు ఉన్నప్పటికీ బిటి నాయుడుకే మరోసారి అధిష్టానం టికెట్‌ను కేటాయించింది.


బిటి నాయుడు, ఎమ్మెల్సీ

### మోహిని అలంకారంలో దర్శనమిచ్చిన

# శ్రీ జ్వాలా నరసింహస్వామి

■ దిగువలో స్వర్ణ శేషవాహనం పై ఊరేగిన శ్రీ ప్రహ్లాద వరదుడు, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో బ్రహ్మోత్సవాలు అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీ రంగనాథ యతీంద్ర మహదేశికన్ స్వామి సమక్షంలో అహోబిలం జనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితా సలహా సభ్యులు వైకుంఠం, మనీయార్ ,అడ్మినిస్ట్రేషన్ సుదర్శన్‌ల ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆరవరోజైన ఆదివారం ఉదయం శ్రీ జ్వాల నరసింహ స్వామిని ప్రత్యేకంగా పట్టు వస్త్రాలు, పూలమాలలతో మోహిని అలంకారంలో అలంకరించి పల్లకిలో కొలువుదీర్చి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం ఉత్సవ ముమూర్తులకు అర్చకులు వేద మంత్రాల మధ్య పంచామృతాభిషేకం నిర్వహించారు. రాత్రి శ్రీ జ్వాల నరసింహ స్వామి శరభ వాహనంపై కొలువుదీరి భక్తులకు

మిగతా 2లో




ఇరుకు ఇరుకుగా కొండ పైన ఇళ్లు కట్టుకున్న ప్రజలు

- కొండగొట్టుపైనే జననివాసాలు.. తీరని ప్రజలు కష్టాలు..
- ఏదికొనాలన్న..ఏదిఅమ్మాలన్నా..కొండెక్కిదిగి రావాల్సిందే..
- త్రాగునీరు కావాలన్నా.. కొండపై నుండి దిగాల్సిందే..
- ఇంటినివేశ స్థలాలు లేక కొండే నివాసంటున్న చిన్న తుంభళం గ్రామ ప్రజలు..
- పంట ఉత్పత్తులను ఇళ్ళలో నిల్వ ఉంచుకోవాలన్న కొండెక్కాల్సిందే
- రవాణా సౌకర్యం లేక అష్టకష్టాలు పడుతున్న ప్రజలు..

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** దశాబ్దాల కాలం నుండి ఇంటి స్థలాలు లేవు. కొండ చుట్టూ పెద్దచెరువు. కొండనుంచి కిందకు దిగితే గట్టుకు ఆనుకొని సాగునీరు, ప్రభుత్వ స్థలాలు లేక కొండపైనే జనవాసాలు ఏర్పాటు..అయిన ఏళ్లు గడుస్తున్నా ఎన్ని ప్రభుత్వాలు మారినా మా తలరాతలు మారలేదు. కనీసం ప్రజలు బాగోగులను కూడా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నతుంభళం గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొండ పైనే ఆవాసాలు ఏర్పాటు

మిగతా 2లో

### ఏదైనా కావాలా..

# కొండదిగిరా మామా..!!


చిన్నతుంభళం గ్రామ కొండపైన నివాసాల దృశ్యం

### పిల్లలకు శాపంగా మారిన

# సెల్‌ఫోన్స్

- నేటి కాలంలో సందు దొరికితే చాలు..మాకు ఫోన్ కావాల్సిందే
- నిమిషం వృధా చేయకుండా నెట్టింట్లో గడపాల్సిందే
- కొందరైతే మొబైల్ చూడనిదే అన్నం తినడం లేదు..
- పిల్లలు చెడు అలవాట్ల బారిన పడేందుకు సెల్‌ఫోన్ తోవ చూపిస్తోంది



2లో

### నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం

# నట్టేట ముంచేసింది

- 12న వైసీపీ పోరుబాట
- మహిళలను ఏమరిచి ఓట్లు వేయించుకున్నారు
- వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎస్.వి.మోహన్‌రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండ కబుర్లు చెబుతూ కాలాన్ని వెల్లదీస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎస్వి మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కర్నూలు నగరంలోని వైకాపా జిల్లా కార్యాలయం నందు ఆయన

మిగతా 2లో


మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎస్వి మోహన్‌రెడ్డి

### అనుభవం ఉన్న చంద్రబాబు

# యువతను ముంచేస్తున్నారు


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి బుట్టా రేణుకా

- 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ?
- విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు..
- ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రైవేట్ పరం చేస్తూ ద్రోహం
- ఈనెల 12న యువత పోరుబాటుకు వైఎస్ఆర్సిపి సిద్ధం..

**ఎమ్మిగనూరు మేజర్ న్యూస్ ప్రతినిధి :** 40 ఏళ్ల రాజకీయ అనుభవంఉన్న చంద్రబాబు నాయుడు యువతను ఎందుకు ముంచేస్తున్నావు..విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నావు.. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావు..

మిగతా 2లో

సూర్య

సోమవారం | 10 మార్చి 2025

# ఏదైనా కావాలా.. కొండదిగిరా మామా..!!

(మొదటి పేజి తరువాయి)



చేసుకొని జీవనాలు కొనసాగిస్తూ కష్టాలు ఎదురుకుంటున్న చిన్న తుంభళంగ్రామస్తుల పై సమస్యలపై సూర్యమేజర్ న్యూస్ కథనం.. కర్నూలు జిల్లా పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నతుంభళం గ్రామం ప్రస్తుతం గ్రామం మేజర్ పంచాయతీ. జనాభా 10వేలుకు పైగా ఉంది. అయితే ఇక్కడ ప్రజలు పడుతున్న బాధలు అన్నీ ఇన్ని కావు. ఇంటి స్థలాలు లేక కొన్ని వందలాది కుటుంబాలు కొండపైనే నివాసం ఉంటున్నాయి. అయితే ఏదైనా కావాలంటే కొండ దిగారా మామ అనాల్సిందే.. కొండపైనే అధిక సంఖ్యలో జన నివాసాలు ఉండటం వలన ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. అదే విధంగా తాగునీటి కోసం ప్రజలు60. 70అడుగులు లోతు వరకు కొండదిగి అక్కడ నుండి మంచి నీళ్లు బిందెలనుతో తలపైన పట్టుకొని కొండను ఎక్కి అక్కడ వంట స్నానం కాలకృత్యం చేసి తమతమ పనులు కోసం వెళ్లి వలసి ఉంటుందంటున్నారు. అలాగునే రైతులు పండించిన పంట ఉత్పత్తులను తమ ఇళ్ళలో నిల్వ చేయాలన్న విక్రయించాలన్న కొండపైకి తీసుకెళ్ళాలన్న అనేక అవస్థలకు గురికావాల్సిన పరిస్థితి ఉందంటున్నారు.అలాగే తమగ్రామానికి ఎలాంటి రవాణా సౌకర్యం లేదు వైద్యం కోసమోలేక ఏదైనా పనులు నిమిత్తం గ్రామానికి ఒక కిలో మీటరు దూరం వెళ్లి మాధవరం రోడ్డు వద్దకు చేరుకొని అక్కడ నుంచి అదోని. ఎమ్మిగనూరు మంత్రాలయం. కర్నూలు. రైచూర్ వంటి పట్టణాలకు వెళ్లి తమ పనులను ముగించుకుని తిరిగి తమ స్వంత గ్రామానికి చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొందంటున్నారు.అలాగునే ప్రతి ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు అనేక వాగ్దానాలు ఇచ్చి తమచేత ఓటు వేయించుకొని వెళ్ళి పోతున్నారేతప్పా మా గ్రామానికి ఏరాజకీయ పార్టీ నాయకులు. అధికారులు చేసిందేమి లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు. ప్రజాప్రతినిధులు స్పందించి తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం. తాగునీటి. విద్యుత్. విద్య. వైద్యం. రవాణా.కొండపైన ఉన్న నిరు పేదలకుఇంటిపట్టాలు మంజూరుచేసి ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మోహిని అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ జ్వాలా నరసింహస్వామి

(మొదటి పేజి తరువాయి)





దర్శనమిచ్చారు. పూజల అనంతరం శరభ వాహనంపై స్వామి వారిని కూర్చోండ బెట్టి ఆలయ మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.

**దిగువ అహోబిలంలో :** దిగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవ రోజైన ఆదివారం స్వర్ణ శేషవాహనంపై ఉత్సవమూర్తులైన శ్రీ ప్రహ్లాద వరద స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం వేకువజామునే అర్చక బృందంతో కలిసి ఉత్సవమూర్తులైన శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం స్వర్ణ శేష వాహనంలో కొలువుంచి ఆలయ మాడ వీధుల గుండా ఊరేగింపుగా మఠం వద్దకు చేరుకున్నారు. మఠం వద్ద 46వ పీఠాధిపతి శ్రీవన్ శ్రీ శఠగోప రంగనాథ యతేంద్ర మహాదేశికన్ స్వామి ఉత్సవ మూర్తులకు మహా మంగళ హారతి సమర్పించి పూజలు నిర్వహించారు. శేషవాహన ఉత్సవంలో ఉభయదారులుగా ఆళ్లగడ్డ తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, నంద్యాల ఆర్డీవో, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. శేష వాహనం ఉభయదారులుగా నంద్యాలకు చెందిన అవ్వరు గౌరీనాథ్ పాల్గొన్నారు వీరు శ్రీ ప్రహ్లాద కైంకర్య సభలో భాగంగా వీరు స్వామివారికి 60 వేల రూపాయల ఆరు కంకణాలను స్వామివారికి సమర్పించారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు అభిషేకం నిర్వహించారు. రాత్రి చంద్రప్రభవాహనంపై శ్రీ ప్రహ్లాద వరద స్వామి కొలువుదీర్చి మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.

**నేడు అహోబిలంలో :** ఎగువ అహోబిలంలో సోమవారం ఉత్సవ మూర్తి శ్రీ జ్వాల నరసింహ స్వామికి ఉదయం ఉత్సవం,రాత్రి పొన్న చెట్టు వాహనంపై కొలువుదీరనున్నారు. దిగువ అహోబిలంలో ఉదయం శ్రీ ప్రహ్లాద వరద స్వామి మోహిని అలంకారంలో భక్తులను అలరించనున్నారు. రాత్రి శ్రీ ప్రహ్లాద వరద స్వామి శరభ వాహనంపై కొలువుదీరి ఆలయ మాడవీధుల గుండా ఊరేగనున్నారు.

# పిల్లలకు శాపంగా మారిన సెల్‌ఫోన్స్

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత కాలంలో యువత సందు దొరికితే చాలు ఆలస్యం చేయకుండా అరచేతిలో సెల్‌ఫోన్ పట్టుకుని నెట్టింట్లో గడపాల్సిందే అన్నట్లుగా మారిపోయారు. వయసొచ్చిన యువతే కాదు అప్పుడప్పుడే పాకుతున్న చిన్న పిల్లలు సైతం మొబైల్ ఫోన్‌కు అలవాటుపడుతున్నారు. చిన్న, పెద్ద అన్న తేడా లేకుండా ప్రతి వ్యక్తి జీవితం చరవాణి చుట్టూ తిరుగుతుంది. గంటల కొద్ది సమయం దానితోనే గడిపేస్తున్నారు. ఉద్యోగులు, ఉపాధి రంగంలో ఉన్న వారి సంగతి పక్కన పెడితే చదువుకునే విద్యార్థులు సెల్‌ఫోన్‌తో చేస్తున్న సన్నిహిత్యం ఆందోళన కల్గిస్తుంది. బయటకు కనిపించని రీతిలో ప్రమాదకరమైన రుగ్మతల బారిన పడుతున్నారు. కరోనా తరుణంలో ఆన్‌లైన్ తరగతుల పేరిట పిల్లల చేతికి వచ్చిన సెల్‌ఫోన్ మహమ్మారిలా వెన్నంటే ఉండిపోయింది. మంచికోసం అందించిన ఆ ఉపకరణం ఇప్పుడు అనేక చెడు అలవాట్లకు దారి చూపిస్తోంది. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పిల్లల వ్యవహారంపై కన్నేసి ఉంచకపోతే అవస్థలు పడాల్సి వస్తుంది.

**యాంత్రికతదే పైచేయి :** టివి సీరియల్స్, సినిమాలలో హీరోయిసమ్ దృశ్యాలు అన్నీ కల్పిత పాత్రలే. వాటికి ఆకర్షితమై నడిస్తే జీవితంలో అనర్థాలు వెంటాడుతాయి. రోజుకు సగటున నాలుగైదు గంటలు ఫోన్ లోనే మునిగితేలడంతో పుస్తకాలను ముందు వేసుకునే సమయం దొరకడం లేదు. ఒత్తిడికి గురై మెల్లమెల్లగా యాంత్రీక జీవనానికి అలవాటుపడుతున్నారు.

**క్రమ'శిక్ష'ణ అవసరమే :** గతంలో ఉపాధ్యాయులు అంటే గౌరవం ఉండేది. విద్యార్థుల బాగు కోరుతూ క్రమశిక్షణలో భాగంగా చిన్నపాటి శిక్షలు వేసేవారు. గతంలో తల్లిదండ్రులే మా పిల్లలను కొంచెం మందలించండి అంటూ స్వచ్ఛందంగా చెప్పేవారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అనుకోకుండా కాస్త గట్టిగా మాట్లాడితేనే పంచాయతీ పెట్టే స్థాయికి రావడంతో పిల్లల్లో మార్పు తీసుకురావడం పెద్ద గుదిబండగా మారింది. మితిమీరిన చరవాణి వినియోగమే కాకుండా సిగిరెట్లు, గంజాయి,మద్యం, తదితరచెడుఅలవాట్లకుసులభంగా చరవాణి ద్వారా లోనయ్యే పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలలో మాటలతో మార్పు అసాధ్యమేనని మానసిక నిపుణులు, ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

**పిల్లలపైన స్నేహపూర్వక పెంపకం అవసరం :**

తల్లిదండ్రులు తమ పిల్లలు అడిగిన వస్తువులను కొనివ్వడమే కాకుండా ఆ వస్తువులను ఎలా వాడాలి, ఎంత మేరకు వినియోగించాలో నేర్పించాలి. సెల్‌ఫోన్ ఉన్న పిల్లలు ఇష్టానుసారంగా వాడకుండా పెద్దల అనుమతితోనే వినియోగిం చేలా లాక్ చేసి ఉంచాలి. సెల్‌ఫోన్‌లో పిల్లలు ఏ పని చేసినా తమ తల్లి దండ్రులు గమనిస్తారనే విషయాన్ని వారు గుర్తించేలా తల్లిదండ్రులు వ్యవహరించాలి. పిల్లలపైన కఠినంగా ఉండటమూ పెంపకంలో భాగమ ని తల్లదండ్రులు గుర్తించాలి. చిన్నప్పటి నుంచి క్రమశిక్షణ, నైతిక విలు వలు పిల్లల్లో అలవరచాలి. తల్లిదండ్రుల ఆలోచనా విధానం పిల్లలపై రుద్దకుండా పిల్లలు వారి సొంత నిర్ణయాలు తీసుకునేలా స్నేహపూర్వక వాతావరణం కల్పించాలి. ఇలాంటి పరిస్థితుల నుంచి పిల్లల్ని రక్షించా లంటే ప్రతి తల్లిదండ్రి సెల్‌ఫోన్, సినిమాలు, సీరియల్స్, సమాజంలోని చెడు అలవాట్లను అలవరుచుకోకుండా సరైన మార్గంలో జీవనాన్ని సాగించడానికి సరైన అలవాట్లను నేర్పించాలి.

# నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం నట్టేట ముంచేసింది

(మొదటి పేజి తరువాయి)

కెడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ ఎస్వి విజయమనోహరి, వైకాపా కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్‌లతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లావ్యాప్తంగా ఈ నెల 12వ తేదీన విద్యార్థులు, నిరుద్యోగుల కోసం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. చంద్రబాబు హయాంలో ఫీజు రీయింబర్స్ మెంట్‌ను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ధీటుగా అన్ని రంగాల్లో రాణించారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బడ్జెట్‌లో విద్యాదీవెన,బైజ్యూస్, ఫీజురీయింబర్స్‌మెంట్‌పై ఊసే లేదన్నారు. విద్యార్థులకు పంపిణీ చేసిన ట్యాబ్‌లపై కూటమి నేతలు విషప్రచారం చేయడం అందరి తెలిసిందేనని అన్నారు. తల్లికి వందనం ఈ సంవత్సరం విద్యార్థులకు జమచేస్తారనే స్పష్టత లేకుండ బడ్జెట్‌ను ముగించారని విమర్శించారు. సరైన మెనూ లేక విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో ఆకలితో అవస్థలు పడుతున్నారన్నారు. అనంతరం ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ ప్రతి జనవరికి జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి జనవరి దాటిపోయినా క్యాలెండర్ మాట ఎత్తడం లేదన్నారు. ఉద్యోగాలు కల్పించకపోతే చొక్కా పట్టుకొని నిలదీయండని నారా లోకేష్ గతంలో చెప్పిన మాటలకు విలువ లేకుండా పోయిందన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో కూటమి సర్కార్ విఫలమైందన్నారు. నిరుద్యోగ బృతి, విద్య,వైద్య రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని అసహనం వ్యక్తం చేశారు. కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ విజయ మనోహరి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆశ కల్పించి జిల్లాలకే పరిమితం చేస్తామని మహిళలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీలు ఇచ్చి అమలు చేయలేక పోయారన్నారు. ప్రజల తరుపున తాము పోరాటాలకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుభవం ఉన్న చంద్రబాబు యువతను ముంచేస్తున్నారు

(మొదటి పేజి తరువాయి)

అధికారంలోకి వచ్చాక అటకెక్కించావు మాయ మాటలతో యువతను మోసం చేసిన కారణంగా ఈనెల 12వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు యువత పోరు బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని కర్నూలు మాజీ ఎంపీ ఎమ్మిగనూరు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బుట్టా రేణుక ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి యువత పెద్ద ఎత్తున కర్నూలుకు తరలి రావాలని పిలుపునిచ్చారు ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఆర్థిక కష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆదుకుంటారని 2014లో అవకాశం ఇస్తే నాటి ఐదేళ్ల పాలన రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత అనుభవమున్న చంద్రబాబుకే దక్కిందన్నారు. 2019లో అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి 100 కోట్ల బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమ రాష్ట్రంగా మార్చిన ఘనత దక్కించుకున్నరన్నారు. కరోనా కష్టాలు ఉన్నప్పటికీ ఐదేళ్లపాటు సంక్షేమం అందించి పేదల కష్టాలు తీర్చారాన్ని గుర్తు చేశారు మరోసారి అనుభవంతో సూపర్ సిక్స్ పథకాలు ఇస్తానంటూ యువత నెత్తిన కుచిటోపి పెట్టిన పాలన రాష్ట్రంలో కొనసాగిస్తున్నారు అన్నారు అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిపోయిన కూడా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ వస్తున్నారని ఫీజు రీయింబర్స్మెంట్ అందించకుండా విద్యా వ్యవస్థను తల్లిదండ్రులను విద్యార్థులను ముంచేశారని దుయ్యబట్టారు రాష్ట్రంలో 15 మెడికల్ కళాశాలలను ప్రవేట్ రాష్ట్రంలో 15 మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేసేందుకు సిద్ధం కావడం లాంటి చర్యలు చేస్తున్నారని దీనివల్ల వైద్య విద్యను పేదలకు అందకుండా చేస్తున్నారని గజమెత్తారు రా చంద్రబాబు నాయుడు నమ్మి మోసపోయిన యువత పోరుబాట పోరు బాటన్స్ పోరు బాటమ్స్ పట్టాలని మీకందరికీ జగనన్న అండగా నిలుస్తారన్నారు. అంతకుముందు పోరు బాట పోస్టర్లను విడుదల చేశారు . ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బుట్టా శివ నీలకంఠ తదితరులు పాల్గొన్నారు .

# నందవరం దేవస్థానంలో వేలం ప్రకటన

**బనగానపల్లెరూరల్,న్యూస్ః**

బనగానపల్లె మండల పరిధిలోని నందవరం శ్రీ చౌడేశ్వరీ దేవస్థానం నందు ఈ నెల 10వ తేదీన ఆలయ జ్యోతి మహోత్సవ సందర్భంగా విద్యుత్ దీపాలంకరణ మరియు షామియానాలు , వంట పాత్రలకు సంబంధించిన వేలం నిర్వహి స్తున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి కామేశ్వరమ్మ తెలిపారు. మార్చి 30వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జ్యోతి మహోత్సవానికి విద్యుత్ దీపాలంకరణ, షామియానాలు, వంట పాత్రలకు సంబంధించిన వేలంలో పాల్గొనదలచిన వారు రూ.5000వేల రూపాయలు ధారావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని వారు తెలిపారు. ఆలయానికి విద్యుత్ దీపాలంకరణకు సంబంధించిన అన్ని వయర్లను వారే సిద్ధం చేసుకోవాలన్నారు. షామియానాలు, వంట పాత్రలను మార్చి 31 ఉదయానికి సిద్ధం చేయాలని తెలిపారు. అలాగే అన్యమతస్థులు ఎవ్వరూ వేలంలో పాల్గొనకూడదని ఆమె తెలిపారు.

# వాల్మీకుల గురించి అవగాహనతో మాట్లాడండి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**

వాల్మీకుల గురించి మాట్లాడే సమయంలో అవగాహనతో మాట్లాడాలని ఎంవిఆర్పిఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవగాహన లేనివారు కులం పేరుతో మాట్లాడటం సబబుకాదని అన్నారు. తమపై ఆరోపణలు చేసే వారికి అవి నిరూపించే అవగాహన ఉందా వాల్మీకుల అభివృద్ధిని నిరూపించగలరా అని ప్రశ్నించారు. మీ హక్కులను ప్రభుత్వాలను తెలియజేసి డిమాండ్ చేయాలి కానీ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చొద్దనే హక్కు లేదని అన్నారు. మా హక్కులను అనుభవిస్తే మాపై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న, రాష్ట్ర న్యాయ సలహాదారులు సుబ్బరాయుడు, రాయలసీమ యువత ఇన్‌చార్జ్ రాజు నాయుడు, సీనియర్ నాయకులు శంకర్, విద్యార్థి నేత శివ, ఈశ్వరయ్య, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం



ఆసుపత్రి నూతన బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో ఎన్నో ఏళ్లుగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న నెరవాటి ఆసుపత్రి తమ నూతన బ్రాంచ్‌ను పద్మావతినగర్‌లో స్థాపించడం జరిగింది. ఈ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నెరవాటి ఆసుపత్రి అధినేత నెరవాటి డాక్టర్ వినోద్‌కుమార్, డాక్టర్ అరుణ కుమారిలు అనేక ఏళ్లుగా నంద్యాల ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకితభావంతో వైద్య సేవలు అందిస్తున్న విశ్వసనీయ సంస్థ వారి ఆధ్వర్యంలో నూతన బ్రాంచ్ ప్రారంభం చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. అధునాతన వైద్య పరికరాలను ఉపయోగించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. నంద్యాలలో నూతనంగా ప్రారంభమైన ఈ ఆసుపత్రి నంద్యాల పట్టణం, పరిసర ప్రాంత ప్రజలకు కూడా అత్యుత్తమ వైద్య సేవలను అందించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపపారు. అనంతరం మంత్రి ఫరూక్‌ను యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ ఫాతిమాబీ, డాక్టర్ సుమన్‌కుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త వేణు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మంత్రి ఫరూక్‌ను సన్మానిస్తున్న ఆసుపత్రి యాజమాన్యం

# యాంటీ ఈవ్ టీజింగ్‌పై ప్రత్యేక నిఘా

ః– ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే చట్టపరంగా చర్యలు

ః– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



ఈవ్ టీజర్లతో మాట్లాడుతున్న తాలుక సిఐ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** కాలేజీల,పాఠశాలల వద్ద ఈవ్ టీజింగ్‌లకు పాల్పడకుండ ప్రత్యేకంగా బీట్‌లను నియమించి తనిఖీ చేస్తున్నామని ఎవరైనా ఈవ్ టీజింగ్‌లకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కాలేజీలు,పాఠశాల వద్ద ఆకతాయిలు అమ్మాయిలపై ఈవ్ టీజింగ్‌లకు పాల్పడుతుండడంతో గత నెల ఫిబ్రవరి 14నుండి జిల్లా వ్యాప్తంగా సంబంధిత స్టేషన్ల పరిధిలో 36బీట్స్ టీంలను ఏర్పాటు చేసి నిఘా ఉంచామన్నారు. ఇప్పటివరకు 2818మందిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపడం జరిగిందన్నారు. ఈవ్ టీజింగ్ నిఘా నిరంతరం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# భానుముక్కలలో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్

11 మోటర్ సైకిళ్ళు..ఒక ఆటో సీజ్

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని భానుముక్కల గ్రామంలో ఆదివారం ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ ఆదేశాల మేరకు ఆత్మకూరు రూలర్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు పాములపాడు ఎస్సై సురేష్ బాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీస్ లతో కవాతు నిర్వహించామని చెప్పారు. సీఐ మాట్లాడుతూ పాములపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో నిఘా ఉంచామని రికార్డులు లేని 11 మోటార్ సైకిల్ ఒక ఆటోను



సీజ్ చేశామన్నారు . అకస్మాత్తుగా రౌడీషీటర్ల ఇళ్లను కూడా తనిఖీ చేశామన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు రోడ్డు ప్రమాదల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అతివేగం అజాగ్రత్త వెళ్లవద్దని సూచించారు. కొత్తగా ఈ చలానా లపై ప్రజలకు అవగాహన కల్పించారు ఎవరైనా గ్రామాల్లో అనుమానంగా తిరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు యువత సెల్ ఫోన్‌కు బానిసలుగా అవుతున్నారని చదువుపై దృష్టిఉంచాలని సూచించారు మట్కా ఆన్లైన్ గేమింగ్‌లో పేకాటక దూరంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులకు ఓటిపిల మెసేజ్లు ఇచ్చి ఆన్లైన్ మోసాలు జరుగుతున్నాయని జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణ, రామేశ్వరరావు, షేక్షావలి, సిబ్బంది టవేశ్వరుడు, యాగంటి,శివ ప్రసాద్,పవన్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఆటో డ్రైవర్

ః– స్టేషన్‌కు తరలించిన పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ ః** నగరంలోని కొత్త బస్టాండ్ వద్ద బస్టాండ్ నుండి బస్సు దిగి వస్తున్న ఓ మహిళపై ఆటో డ్రైవర్ అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన ఆదివారం నాల్గో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆటో డ్రైవర్ రోడ్డు దాటి వస్తున్న మహిళను చేయి పట్టుకుని తన ఆటోలో ఎక్కాలని బలవంతం చేయడంతో కోపోద్రేకురాలు అయిన మహిళ ఎందుకు లాగుతున్నావని ప్రశ్నించడంతో ఆటో డ్రైవర్ ఆమెపై చేయి చేసుకున్నాడు. ఇది గమనించిన ట్రాఫిక్ పోలీస్,స్థానిక ప్రజలు అతనిని మందలించినా వినకపోవడంతో అతని ఆటోను స్థానిక పోలీస్‌స్టేషన్‌లోఅప్పజెప్పారు.




మహిళతో దురుసుగా మాట్లాడుతున్న ఆటో డ్రైవర్

మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని నాల్గవ పట్టణ పోలీసులు తెలిపారు.

# అసాంఘిక కార్యక్రమాలపై డ్రోనాస్త్రం

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి పోలీసులు డ్రోన్‌లను అస్త్రాలుగా వినియోగిస్తున్నారు. నంద్యాల జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ మందా జావలి ఆల్ఫోన్స్ సూచనలతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నారు. నంద్యాల శివారు ప్రాంతాలైన తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలోని సుగాలిమెట్ట, అబాండంతాండా, అయ్యలూరు, స్కంధ వెంచర్, బిల్లలాపురం, పంప్ హౌస్, చెరువుకట్ట, తదితర గ్రామాల్లో పరిధిలో, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై డ్రోన్‌లతో నిఘా పెట్టారు. అందులో దృశ్యాల ఆధారంగా ఆదివారం తాలూకా ఎస్సై గంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. డ్రోన్ సాంకేతికతను నేరాల నియంత్రణకు వినియోగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నంద్యాల శివారు ప్రాంతాలు, తోటలు, పార్క్‌ల ఉపరితలంలోకి డ్రోన్‌లను పంపించి నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు.



డ్రోన్ సహకారంతో తనిఖీలు చేస్తున్న పోలీసులు

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని టీడీపీ వీరాభిమాని మృతి



ఉన్న కురువ ఈరన్న( ఫైల్‌ఫోటో)

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్ల గ్రామ శివార్లలో శనివారం రాత్రి గుర్తు తెలియని వాహన ఢీ కొనడంతో ఒంటెడుదిన్నె గ్రామానికి చెందిన కురువ ఈరన్న (30) అనే వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం తెల్ల వారుజామున మృతి చెందినట్లు సీఐ గంగాధర్ తెలిపారు. అందిన సమాచారం మేరకు ఒంటెడుదిన్నె గ్రామానికి చెందిన కురువ ఈరన్న టీడీపీ పార్టీ కి వీరాభిమాని గత నాలుగేళ్లుగా టీడీపీ టీషర్టు వేసుకొని (టీడీపీ జెండా) యువగళం జెండాను చేతపట్టు కొని గోనెగండ్ల, ఒంటెడుదిన్నె, గాజులదిన్నె, హెచ్కెరవాడి గ్రామాలలో తిరిగేవాడు, ఈరన్నకు తల్లిదండ్రులు కురువ ఉరుకుంద, చంద్రమ్మలు చిన్న తనంలోనే మృతి చెందారు. అక్క మాత్రమే ఉంది. అయితే ఆలనా పాలన చూసుకొని వారు లేక పోవడంతో టీడీపీ జెండా చేపట్టి గ్రామాలు తిరుగుతూ ఎవరు అన్నం పెడితే వారి దగ్గర తినేవాడు. టీడీపీ పార్టీ అన్నా చంద్రబాబు నాయుడు, లోకేష్ అంటే చాల అభిమానం. అయితే శనివారం రాత్రి గోనెగండ్ల నుంచి తన స్వగ్రామమైన ఒంటెడుదిన్నెకు కాలి నడకన వెలుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో తీవ్రగాయాల పాలయ్యాడు. అక్కడ ఉన్న స్థానికులు 108 కు ఫోన్ చేసి చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుని అక్క నరసమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బండలాగుడు పోటీలకు అనుమతి లేదు

ఇన్‌ఛార్జ్ ఎస్ఐ హరిప్రసాద్

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలంలోని పెద్దవంగలి గ్రామంలో శ్రీ హజరత్ దస్తగిరి స్వామీ ఉరుసు సందర్భంగా బండలాగుడు(రాతిదూళం)పోటీలకు అనుమతి లేదని ఇన్‌చార్జ్ ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల 12,13 న పెద్దవంగలిలో దస్తగిరి స్వామీ ఉరుసు సందర్భంగా బండలాగుడు,గాడిద పోటీల నిర్వహణకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. కావున వీటి నిర్వహణకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ ః** లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ సునీల్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని నన్నూరు గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం రాత్రి గడివేముల మండలం ఉండుట్ల గ్రామానికి చెందిన తలారి రంగనాయకులు(50) అనే రైతు తన పంట పొలంలో సాగు చేసుకున్న పొగాకు పంటను విక్రయించడానికి మరో ఇద్దరు రైతులతో కలిసి వచ్చాడని జాతీయ రహదారి పక్కనున్న హోటల్‌లో భోజనం చేయడానికి రోడ్డు దాటుతుండగా నంద్యాల వైపు నుంచి కర్నూలు వైపు వెళ్తున్న లారీ రంగనాయకులును అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో రంగనాయకులు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు వున్నారు. మృతుడి భార్య ఐదేళ్ల క్రితం చనిపోయింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సునీల్ కుమార్ తెలిపారు.






రంగనాయకులును ఢీకొన్న లారీ , మృతిచెందిన రంగనాయకులు

# షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం



**పాములపాడు ,మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని జూటూరు మజార గ్రామ మైన కొల్స్ ఆనందపురంలో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన చోటుచేస్తుంది వివరాల్లోకి వెళ్తే అదే గ్రామం లో నివాసం ఉంటున్న అవార్ణం తండ్రి నాగన్న లో ఆదివారం కావడంతో ప్రార్ధన నిమిత్తం చర్చికి వెళ్లారు. అదే సమయంలో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగడంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం మంటలు అదుపు చేసే ప్రయత్నం చేశారు . ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేశారు. మంటలు ఎక్కువ గుడిసెలో ఉన్న సామాను కూడా తీయలేకపోయామని సుమారు రూ లక్ష 50 వేలు సుమారు ఆస్తి నష్టం ఉంటుందని బాధితులు తెలిపారు. రోజు కూలి పనులకు వెళ్లి జీవనం కొనసాగి స్తున్నామని ఉన్న నీడ కూడా లేదని ప్రభుత్వం ఆదుకొని సహాయం చేయాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మాయలూరు, కానాల గ్రామాల మధ్య ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సంజామల మండలం కానాల గ్రామానికి చెందిన మేడిగ కమలాకర్ (44) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై బిటి వెంకటేశ్వర్లు తెలిపారు. గోవిందపల్లె గ్రామం వద్దనున్న సోలార్ ప్లాంట్ వద్ద కమలాకర్ పని చేస్తూ మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో మోటర్ సైకిల్‌పై కానాలకు వెళ్తుండగా రైలు బ్రిడ్జికి ముందు ఉన్న మలుపు వద్ద అదుపు తప్పి మోటర్ సైకిల్ గుంతలో పడింది. ఈ ప్రమాదంలో కమలాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి

**నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు**

**అభిరుచి మధును ఘనంగా సన్మానించిన ఎస్టీటీఎఫ్ రాష్ట్ర మరియు నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** అనాదిగా వస్తున్న గిరిజన సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నంద్యాల జిల్లా కన్వీనర్ అభిరుచి మధు అన్నారు. ఆదివారం షెడ్యూల్డ్ ట్రైబ్స్ టీచర్స్ ఫెడరేషన్(ఎస్టీటీఎఫ్) రాష్ట్ర మరియు నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ ప్రపంచంలోని 90 శాతం భాషలు గిరిజనులవేనని, భాషలు లేని గిరిజనులు 5 శాతం మాత్రమే అని చెప్పారు. గిరిజనులు తక్కువ మంది మాత్రమే తమ భాషలో మాట్లాడతారని, ఇలా ఉండడం వల్ల భాష, సంస్కృతిసంప్రదాయాలు అంతరించే పోయే ప్రమాదముందన్నారు. గిరిజన కుటుంబాల్లోని పిల్లలకు చిన్నప్పటి నుంచే సంస్కృతి సంప్రదాయాలు, భాషలోని ప్రాముఖ్యతను తల్లిదండ్రులు నేర్పించాలన్నారు. ఎస్టీటీఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గొర్ల సుధాకర్,కాలింగిరి కుమార్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని డోన్ ప్రాంతానికి కేంద్రీయ విద్యాలయం కేటాయించినందుకు, మధ్యతరగతి ఉద్యోగులకు ఇన్కమ్ టాక్స్ నుండి వెసులుబాటు కల్పించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ ఎస్టీటీఎఫ్ బలమైన ఉపాధ్యాయ సంఘంగా అవతరించాలని తన సహకారం ఎల్లప్పుడూ ఉపాధ్యాయులకు ఉంటుందన్నారు. అలాగే ఎస్టీటీఎఫ్ కు ప్రభుత్వ నుండి గుర్తింపు వచ్చేందుకు సహాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ,నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కేశాలు నాయక్, అధ్యక్షులు నాగరాజు,ఉపాధ్యక్షులు రాము,కార్యదర్శి తిక్కస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మోసపోయిన రైతులకు న్యాయం చేసిన అధికారులకు అభినందనలు

**ప్రభుత్వాలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్:**ఆళ్లగడ్డ నియోజకవర్గంరుద్రవరం మండలంలో మధ్య దళారుల చేతిలో మోసపోయిన రైతులకు న్యాయం చేసిన పోలీస్ అధికారులకు, న్యాయవాదికి, మీడియా సోదరులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు ఒక ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం, అప్పనపల్లి, గోనవరం, పెద్ద కంబలూరు గ్రామాల్లో మొక్కజొన్న ధాన్యాన్ని మధ్య దళారులైన పంతాల గోపాల్, కాసుల మనోహర్ లకు అమ్మి వారి చేతిలో రెండు కోట్ల రూపాయలు నష్టపోయిన రైతులకు వారిని మోసం చేసిన వారి వద్ద నుండి 45 శాతం అనగా 95 లక్షల రూపాయలు డబ్బులు వసూలు చేసి రైతుల అకౌంట్లో వేయించిన ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ కి, సిరివెళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ వంశీధర్ కి, రుద్రవరం ఎస్సై వరప్రసాద్ కి, ఆళ్లగడ్డ న్యాయవాది రమణయ్యకి, అందుకు సహకరించిన మీడియా సోదరులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటీగా అభినందనలు తెలిపారు. రైతన్నల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సకాలంలో దళారుల నుండి రైతాంగాన్ని కాపాడినందుకు తమ సంఘంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. భవిష్యత్తులో రైతులు మోసపోకుండా ఉండాలంటే ఇలాంటి మధ్య దళారులకు కఠినమైన శిక్షలు వెయ్యాలని అధికారులను కోరారు. మధ్య దళారుల చేతిలో రైతుల దోపిడీకి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ప్రభుత్వం కూడా రైతులకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన మద్దతు ధరలు రైతులకు తెలియజేసి వాటిని వెంటనే అమలు జరుపుటకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనందువల్లనే రైతులు మధ్య దళారులను ఆశ్రయించి వారి చేతిలో బలైపోతున్నారన్నారు. సకాలంలో రైతుల ఉత్పత్తులను కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం జరుగుతున్నందువలనే రాష్ట్రవ్యాప్తంగా మధ్య దళారుల దోపిడీ రోజు రోజుకు తీవ్రమవుతుందన్నారు. రైతులకున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని మార్కెట్ ధరల కంటే అతి తక్కువ ధరకు కొనుగోలు చేయడం, తూకాల్లో మోసం చేయడం, చివరకు డబ్బులు ఇవ్వకుండా పారిపోవడం, లేదంటే ఐపీ పెట్టడం లాంటి సంఘటనలు తీవ్రతరం అవుతున్నాయన్నారు. అందువల్ల రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలై చివరకు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఈ ప్రభుత్వాలు కల్పిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల అన్ని రకాల పంటలను ప్రభుత్వాలే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో రైతాంగం కూడా రాజకీయాల కతీతంగా సంఘటితంగా వుండి ప్రభుత్వాల ద్వారా మద్దతు ధరలు అమలు జరిపించుకొనేలా ఐక్య కార్యాచరణ ఉండాలన్నారు.

# వివాహ మహోత్సవానికి హాజరైన పలువురు ప్రముఖులు

**అంగరంగ వైభవంగా జరిగిన వివాహ మహోత్సవ వేడుక**



హాజరైన కాతా రమేశ్ రెడ్డి

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు గ్రామంలోనిఆత్మకూరు వారి పెళ్లి పిలుపునకు పలువురు ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.మండలంలోని మిడుతూరు గ్రామానికి చెందిన ఆత్మకూరు సరిత మల్లికార్జున దంపతుల కుమారుడు నాగ కిషోర్ వాహిని, వివాహ మహోత్సవానికి మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి కాతా రామ చంద్రారెడ్డి, తువ్వ రామ నాగేశ్వర్ రెడ్డి, వైసీపీమండల కన్వీనర్ తువ్వా లోకేశ్వర్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తువ్వ శివరామకృష్ణారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కళ్యాణానికి ఆర్యవైశ్య ప్రముఖులుభూమా కృష్ణమోహన్ శెట్టి,కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు కటకం సత్యమయ్య, లక్ష్మీనారాయణవివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు పలువురు ప్రజాప్రతినిధులు ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

# పెద్దవంగలిలో హుండీల లెక్కింపు



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలం లోని పెద్దవంగలి గ్రామంలో శ్రీ హజరత్ దస్తగిరి స్వామి హుండీల లెక్కింపు కార్యక్రమం ఆదివారం చేపట్టారు.దర్గా ప్రాంగణంలో ఎస్ఐ హరిప్రసాద్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో హుండీలు తెరచి లెక్కించారు.భక్తులు 2024 సంవత్సరం ఉరుసు నుంచి నేటి వరకు రూ 4,52, 230ల నగదు,2024లో 3.1 కేజీల వెండి,2025లో 8.5కేజీల వెండిని,అలాగే 168 కేజీల చిల్లర నాణములను కానుకలుగా సమర్పించారు.ఈ సొమ్ముతో దర్గాను అభివృద్ధి చేయాలని ఎస్ఐ సూచించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బంగారు పరీఫం,ఎఎస్ఐ నబీ,హెచ్సి వెంకటరెడ్డి, విఆర్ఓ శ్రీనివాసులు,దర్గా కమిటీ సభ్యులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



**దస్తగిరి స్వామి అన్నదాన సత్రంలో అన్నదానం :** చాగలమర్రి మండల పరిధిలోని పెద్ద వంగలి గ్రామంలో దస్తగిరి స్వామి అన్నదాన సత్రంలో ఉరుసు సందర్భంగా ఆదివారం నుండి సోమ మంగళ బుధవారం వరకు నిత్య అన్నదానం నిర్వహించబడుతుందని అన్న సత్రం నిర్వాహకులు షబ్బీర్ తెలిపారు. కావున ఉరుసుకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ భోజనం చేయాలని కోరారు.

# ఉచితంగా వైద్య శిబిరానికి విశేష స్పందన



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య బృందం

**మిడుతూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఉచితం మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన ఆదివారం లభించింది. ఈ వైద్య శిబిరానికి లక్ష్మీ సాయి క్లినిక్ కర్నూల్ డాక్టర్లు ఎం ప్రవీణ్ కుమార్ రెడ్డి గ్యాస్ట్రో, బి కిరణ్ కుమార్ రెడ్డి ఎండి కార్డియా, డాక్టర్ బి మహేశ్వర్ రెడ్డి ఎంబిబిఎస్ ఎమ్మెస్ అర్థో, దంత వైద్యులు దినేష్ బి డి ఎస్ డాక్టర్ లలిత ఎంబిబిఎస్ ఎంఎస్ వారు పాల్గొన్నారు. ముందుగా షుగర్ ,బిపి, వ్యాధి ఉన్న వ్యక్తులకు వందమందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. హార్ట్ పేషెంట్లను 80 మందిని గ్యాస్ట్రో 30 మందిని దంత వైద్యులు 30 మందిని గైనిక్ డాక్టర్30 మందిని దాదాపుగా 280మంది పేషెంట్లను వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు టాబ్లెట్లను అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి : గా డాక్టర్ ఎంఎం భాషా ఆధ్వర్యంలో గ్రామీణ వైద్య సంఘం వైద్యులు పాల్గొన్నారు .హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మేఘ వైద్య శిబిరం వైఎస్ఆర్ గార్డెన్ లో ఆదివారం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో ఏర్పాటుచేసిన వైద్య సదుపాయాలు జనరల్ మెడిసిన్, , గైనకాలజీ, జనరల్ సర్జన్,ఈఎన్టీ,అప్తమాలజిస్ట్, రక్త పరీక్షలు ఈసీజీఈ వైద్య శిబిరంలో నిర్వహించారు. సుమారు225 మంది రోగులను పరిశీలించా రు.

# ప్రజా దర్బార్‌లో వినతుల స్వీకరణ



ప్రజాదర్బార్‌లో వినతులను స్వీకరిస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్‌లో మంత్రి ఫరూక్ పలువురు నుంచి అర్జీలు స్వీకరించారు. పలు రకాల సమస్యలతో వచ్చిన వారి నుంచి అర్జీలను స్వీకరించి ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# నిబంధనలను అక్రమిస్తే చర్యలు తప్పవు

**– ఏవిఆర్ స్కూల్లో ఎంఈఓ తనిఖీలు**



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** ఏవిఆర్ ప్రైవేట్ స్కూలు యజమాన్యం ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎంఈఓ రమేష్ హెచ్చరించారు. సూర్య నేటి దినపత్రికల్లో ఏవిఆర్ పాఠశాలకు నిబంధనలు వర్తించవా ? అనే శీర్షికను ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయాన్ని స్పందించిన ఏవిఆర్ ప్రైవేట్ పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. స్కూల్లో పరిసర ప్రాంతాలను, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల మేరకు ఉపాధ్యాయులకు బిఈడి లేదా టీటీసీ ట్రైనింగ్ అయిన సర్టిఫికెట్స్ ప్రధానోపాధ్యాయులకు బీఈడి ఖచ్చితంగా ఉండాలని ఆయన తెలిపారు. లేనిపక్షంలో అర్హులు కారన్నారు. ఏవిఆర్ పాఠశాలలో పని చేస్తున్న సిబ్బంది అందరూ సర్టిఫికెట్లు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం అర్హులు కాని వారిపై చర్యలు తప్పవ ని జిల్లా అధికారులు తెలియజేశారు.

# బురాన్ దొడ్డిలో గోకారమయ్య ఊరుసు



విద్యుత్ కాంతులతో వెలుగొందుతున్న శ్రీ శ్రీ శ్రీ గోకారమయ్య స్వామి దర్గా

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండల పరిధిలోని బురాన్ దొడ్డి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ సయ్యద్ హాజరాత్ గోకారమయ్య ఊరుసు సోమవారం అంగరంగ అభవంగా నిర్వహించనున్నారు. ఆది, సోమ, మంగళ వారాలలో జరుగు ఊరుసుకు భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి గోకారమయ్య స్వాములను దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి స్వామి కృపను పొందుకోవాలని ఊరుసు నిర్వాహక పెద్దలు తెలిపారు.

## డ్రోన్ కెమెరాతో పోలీస్ నిఘా ఉంచాం ..ఎస్సై సురేష్ బాబు



**పాములపాడు మేజర్ న్యూస్ :** డ్రోన్ కెమెరాలతో పోలీసు నిఘా ఉంచామని ఎస్సై సురేష్ బాబు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం పేకాట చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే డ్రోన్ కెమెరా ద్వారా వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామని ఆయన తెలిపారు ఆదివారం పాములపాడు కంబాలపల్లి రుద్రవరం ఎర్రగుడూరు గ్రామ శివారులలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

# జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభం

చదరంగం ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రవి కృష్ణ



జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభిస్తున్న డాక్టర్ రవి కృష్ణ, ప్రగతి రెడ్డి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో,జిల్లా చదరంగం సంఘం కార్యదర్శి రామ సుబ్బా రెడ్డి నిర్వహణలో ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో 17 సంవత్సరాల లోపు బాల బాలికల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, రామకృష్ణ పీజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రగతి రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయని అన్నారు. ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని, దాని నుంచి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లల మేధో వికాసం జరుగుతుందన్నారు. ప్రగతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు,కళలు వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. నిజాముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొంటే క్రమశిక్షణ కూడా అలవడుతుందని అన్నారు.డాక్టర్ రవికృష్ణ,ప్రగతి రెడ్డి చదరంగం బోర్డుపై పావులు కదిలించి పోటీలు ప్రారంభించారులయన్స్ క్లబ్ కోశాధికారి మామిళ్ళ నాగరాజు, నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, ఆర్బిటర్ సుజాత, చెస్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ కళ్యాణ చక్రవర్తి,వ్యాయామ ఉపాధ్యాయులు ఓబులేసు,శివుడు, వందమంది క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రీడాకారిణి పబ్బతి చిన్మయి శ్రేయకు సన్మానం



క్రీడాకారిణికి మెమెంటో అందజేస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల శ్రీ వాసవి యువసేన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, నంద్యాల రెడిమెడ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రముఖ బిల్డర్ పబ్బతి వేణుగోపాల్, అడ్వకేట్ అపర్ణ దంపతుల కుమార్తె పబ్బతి చిన్మయి శ్రేయ రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలు ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించి జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఎస్‌కెఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతుల మీదుగా చిన్మయి శ్రేయకు మెమెంటో అందజేశారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికకావడం అభినందనీయమన్నారు.

## హ్యూమన్ మైక్రోబయోమ్‌పై అవగాహన సదస్సు


పిజీ విద్యార్థులతో సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** కర్నూలు మెడికల్ కాలేజ్ మైక్రో బయాలజీ విభాగంలో ఆదివారం హ్యూమన్ మైక్రోబయోమ్ పై డాక్టర్ రేణుకా దేవి నాయకత్వంలో పిజి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సిఎంఈ ప్రోగ్రాం(జోనల్-111) సెమీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివప్రసాద్,డాక్టర్ కుముద,డాక్టర్ నాగజ్యోతి, డాక్టర్ చక్రపాణి, హ్యూమన్ మైక్రోబయోమ్‌పై నిపుణులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ సోమశేఖర్ ఒబ్జర్వర్, డాక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి కృషి



విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న డిఇఒ

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ఏవిఆర్ విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని సంఘ డిఇఒ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. విద్యాసంస్థల ఛైర్మన్ అంబరపు వెంకటేశ్వర్లు, సీఈఓ వివేకానంద, వైస్‌ఛైర్మన్ వీర కుమారిల సహకారంతో 10 బ్యాంచులలో పోటీ పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఏవిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో పత్తికొండ శాఖలో గత డిసెంబర్ మాసంలో నిర్వహించిన సాట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. సుమారు 800 మంది విద్యార్థులు పత్తికొండ ఏవిఆర్ స్కూల్లో నిర్వహించిన పరీక్షల్లో పాల్గొన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు మూడు విభాగాల్లో అన్ని తరగతుల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసి పోటీ పరీక్షల్లో పాల్గొన్న అందరి విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిఇఒ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలకు మంచి ఉద్యోగం రావాలని, ఆర్థికంగా ఎదగాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఏవిఆర్ కళాశాల ప్రిన్సిపల్ ఆజ్మీన్, వైస్ ప్రిన్సిపల్ శివశంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దైవదర్శనం కోసం వెళ్లి వస్తూ.. మృత్యు ఒడిలోకి

**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :**



మండలంలోని చింతకొమ్మదిన్నె గ్రామం వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పిట్టల సుధాకర్ అనే యువకుడు దుర్మరణం చెందారు. కడపకు చెందిన ముగ్గురు వ్యక్తులు మహానంది దర్శనం కోసం వెళ్లి తిరిగి కార్లో వస్తుండగా చింతకొమ్మదిన్నె సమీపంలో వారు ప్రయాణిస్తున్న కారు మోరీ ని ఢీకొనింది. ఈ ఘటనలో కారు డ్రైవ్ చేస్తున్న సుధాకర్ మరణించగా వెంకటేశ్వర్లు మనీష్ కుమార్, రాహుల్ అనే వ్యక్తులు గాయపడినట్లు రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.

## ఆర్‌జిఎం ఎక్స్‌పో 2025కు మంత్రి ఫరూక్‌కు ఆహ్వానం



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాలలో మార్చి 15,16వ తేదీల్లో నిర్వహించే ఆర్‌జిఎం ఎక్స్‌పో 2025కు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను కళాశాల యాజమాన్యం ఆహ్వానించడం జరిగింది. కళాశాల తరపున వెంకటేశ్వర్లు, సుధీర్, సుబ్బి, తదితరులు మంత్రి ఫరూక్‌ను ఆదివారం కలిసి ఆహ్వానించారు.

## ఎమ్మెల్యే బీవీని సత్కరించిన కురువ సంఘం నాయకులు

● అసెంబ్లీలో బీవీ చేసిన ప్రసంగంపై హర్షం


ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డిని సన్మానిస్తున్న కురువ సంఘం నాయకులు

**ఎమ్మిగనూరు అర్బన్, మేజర్ న్యూస్:** మాదారి కురువ, మాదాసి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సోమలింగం ఆధ్వర్యంలో కురువ సంఘం నాయకులు ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు వేసి ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. పలు అంశాల గురించి అసెంబ్లీలో ఎమ్మెల్యే బీవీ చేసిన ప్రసంగంపై వారు హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మిగనూరు ప్రాంత సమస్యలతో పాటు మాదాసి కురువ/ మాదారికురువలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా శాసనసభలో గళమెత్తిన మొట్ట మొదటి వ్యక్తి ఎమ్మెల్యే బీవీ ఒక్కరేనన్నారు. ఇక ముందు కూడా కుల ధ్రువీకరణ పత్రాలు తాము పొందేవరకు ఎమ్మెల్యే బీవీ తమ కులస్తులకు మరింత అండగా నిలబడతారన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తమ కురువ కులస్తులందరూ బీవీకి మద్దతుగా నిలబడతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కేసీ. మద్దిలేటి, జిల్లా అధ్యక్షులు నాగరాజు, ఎమ్మిగనూరు తాలూకా ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, కులుమాల వెంకటేశు, నాగార్జున కర్నూల్ పార్లమెంటు కురువ సాధికారత కమిటీ మెంబర్ కేటీ వెంకటేష్, బనవాసి అయ్యలప్ప, నాగరాజు, హనుమంతు, వీరేష్, జైపాల్, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## గోస్పాడు ఎస్ఐపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

- ఎస్ఐపై డిఐజికి ఫిర్యాదు
- రాష్ట్ర బీజేపీ అధిష్టానం... డిజిపి దృష్టికి తీసుకొని వెళతా
- నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు



**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కొందరు పోలీసు అధికారులు వైసీపీ నాయకుల కొమ్ముకాస్తున్నారని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు ఆరోపించారు. నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలంలో వైసీపీకి చెందిన బలమైన వర్గం బీజేపీలో చేరడంతో కొందరు పోలీసు అధికారులకు మింగుడుపడటం లేదని విమర్శించారు. రాష్ట్రంలో అధికారం మారిన ఇంకా వైసీపీ ప్రభుత్వం ఉన్నట్లు కొందరు పోలీసులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. గోస్పాడు ఎస్ఐ మండల పరిధిలోని యాళ్లూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బీజేపీ చేరారని ఆ బీజేపీ నాయకులను, బీజేపీ పార్టీని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఆదివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యాళ్లూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బెక్కం కుటుంబ సభ్యులు, ఆయన వర్గీయులు ఇటీవల బీజేపీ పార్టీలో చేరారన్నారు. మండలంలో వైసీపీ నాయకులకు పెద్ద ఎదురుదెబ్బ తగలడంతో వైసీపీ నాయకులకు దిక్కుతోచని పరిస్థితి ఎదురైందని అన్నారు. మండలంలోని కొందరి వైసీపీ నాయకుల సూచనల మేరకు గోస్పాడు ఎస్సై యాళ్లూరు గ్రామంలో ఇటీవల బీజేపీ పార్టీలో చేరిన నాయకుల ఇళ్ల వద్దకు ఉదయాన్నే వెళ్లి బెల్ట్ షాపులు నడుపుతున్నారంటూ వారి ఇళ్ల వద్ద నడిరోడ్డులో కించ పరిచే విధంగా నాయకులను మాట్లాడరని ఆరోపించారు. చివరకి మహిళలను అని చూడకుండా పత్రికల్లో రాయలేని విధంగా ప్రవర్తించారన్నారు. అలాగే బీజేపీ పార్టీని దూషించారని అన్నారు. జరిగిన విషయాన్ని నాయకులు తన దృష్టికి తీసుకొని వచ్చార న్నారు. గ్రామంలో జరిగిన సంఘటన వివరాలు తెలుసుకున్న తర్వాత విషయాన్ని డిఐజి దృష్టికి తీసుకొని వెళ్లినట్లు తెలిపారు. బీజేపీ నాయకులను, మహిళలను కించపరిచే విధంగా మాట్లాడి, బీజేపీ పార్టీని దూషించిన గోస్పాడు ఎస్సై పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించ కుంటే రాష్ట్ర బీజేపీ అధిష్టానం, డి జిపి దృష్టికి తీసుకొని వెళతానని తెలిపారు.. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో పోలీసు శాఖ బీజేపీ పార్టీ నాయకులను గౌరవంగా చూడాలని కోరారు. గోస్పాడు ఎస్సై ప్రవర్తన మార్చుకోవాలన్నారు.

## ఘనంగా నారాయణాచార్యుల శత జయంతి ఉత్సవాలు


పోమిశెట్టి వెంకట రమణయ్యను సన్మానిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్ న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ స్థాపకుల్లో ఒకరైన మాళిగి నారాయణాచార్యుల శత జయంతి ఉత్సవాలు ఆదివారం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వాసవి విద్యాసంస్థల అధినేత ఉత్తరాధి మఠాధికారి రామూర్తి ఆచారి, భాజాపా నాయకులు నాగప్ప,విశ్రాంత ఎమ్మార్వో క్రిష్టన్న తదితరులు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విహెచ్‌పి స్థాపన కోసం నారాయణ చార్యులు చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. హిందూ సమాజ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాడిచర్ల ప్రదీప్, కట్టా రాఘవేంద్ర ప్రసాద్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING ODD MAN OUT

(గత సంచిక తరువాయి.....)

**46. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. 840 బి. 1295
సి. 4625 డి.9800
జవాబు :
ఎ. $840=29^2-1=29\times29=841-1=840$.
బి. $1295=36^2-1=36\times36=1296-1=1295$
సి. $4625=68^2+1=68\times68+1=4624+1$ $=4625$. ఇది భిన్నమైనది. ఎందుకంటే ఇక్కడ ఖచ్చిత వర్గమూలానికి 1 కలిపితే 4625 వస్తున్నది. కాబట్టి మిగిలిన వాటిలో 1 తీసివేయబడింది.
డి. $9800=99^2-1=98\times98-1-9801-1=9800$

**47.క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. న్యాయం బి. సుప్రీంకోర్టు
సి. హైకోర్టు డి. సెషన్స్ కోర్టు
జవాబు :
ఎ. న్యాయం భిన్నమైనది. మిగిలిన మూడు కోర్టులు న్యాయం కాపాడుటకు కృషి చేస్తాయి.

**48.క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. 248 బి. 339
సి. 444 డి. 111
జవాబు :
ఎ. 248లో $2\times4=8$. ఇందులో మొదటి రెండు సంఖ్యల లబ్ధం మూడవ సంఖ్య వస్తుంది.
బి. 339లో $3\times3=9$. ఇందులో కూడా మొదటి రెండు అంకెల లబ్ధం మూడవ అంకె వస్తుంది.
సి. 444లో మాత్రం $4\times4=16$. ఇది భిన్నమైనది. ఇందు మూడవ సంఖ్య 4 మాత్రమే ఉంది.
డి. 111లో $1\times1=1$. ఇందులో కూడా మొదటి రెండు అంకెల లబ్ధం మూడవ అంకెకు సమానం.

**49.క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. ఈసల్ బి. బ్రష్
సి. పెయింట్ డి. ఫ్యాబ్రిక్
జవాబు :
(డి) ఫ్యాబ్రిక్ పెయింట్‌కి సంబంధించినది కాదు. భిన్నమైనది. మిగిలిన మూడు పెయింట్‌కి సంబంధించినవి.

**50.క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. 36-54 బి. 63-52
సి. 72-35 డి. 68-001
జవాబు :
ఎ. 36-54లో $3^2+6^2=9+36=45$.
దీనిని రివర్స్‌లో రాయగా 54 వస్తుంది.
బి. 63-52లో $6^2+3^2=36+9=45$. దీనిని రివర్స్‌లో రాయగా 54 వస్తుంది. ఇది తప్పు ఇది భిన్నమైనది. 52 రావాలి.
సి. 72-35లో $7^2+2^2=49+4=53$.
దీనిని రివర్స్‌లో రాయగా 35 వస్తుంది.
డి. 68-001లో $6^2+8^2=36+64=100$.
దీనిని రివర్స్‌లో రాయగా 001 వస్తుంది.
పై నాలుగింటిలో (బి) అనేది భిన్నమైనది.

**51.క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. (40,140) బి. (75, 262.5)
సి. (25, 86.5) డి. (50,175)
జవాబు :
ఎ. (40, 140)లో $40\times3.5=140$ అవుతుంది.
బి. (75, 262.5) లో $75\times3.5=$ 262.5 అవుతుంది.
సి.(25, 86.5) లో $25\times3.5=87.5$.
ఇది భిన్నమైనది. 86.5 రావాలి.
డి. (50, 175)లో $50\times3.5=175$ అవుతుంది. పై నాలుగింటిలో (సి) భిన్నమైనది.

**52.క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. విద్యార్థి-చదువు బి. కార్మికుడు-శ్రమ
సి. గడ్డపార-వ్యవసాయం డి. వైద్యుడు-చికిత్స
జవాబు :
(సి) భిన్నమైనది. గడ్డపార-వ్యవసాయం ఇది తప్పు. ఇక్కడ రైతు-వ్యవసాయం అని ఉండాలి.
మిగిలిన మూడు ఛాయిస్‌లలో వ్యక్తులను వారి వారి పనులను పోల్చడం అయింది.

**53.క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. హైడ్రో మీటర్ బి. కిలోమీటర్
సి. లాక్టోమీటర్ డి. ధర్మామీటర్
జవాబు : (బి) కిలోమీటర్ దూరము కొలుచుటకు వాడతారు. ఇది భిన్నమైనది.
ఎ. హైడ్రోమీటర్ ద్రవాల సాంద్రత కొలుచుటకు.
బి. లాక్టోమీటర్ పాల సాంద్రత కొలుచుటకు.
డి.ధర్మామీటర్ ఉష్ణోగ్రత కొలుచుటకు ఉపయోగిస్తారు.

**54. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. 95 బి. 174 సి. 287 డి. 1
జవాబు :
ఎ. $95=5^3-5^2-5^1=125-25-5=95$
బి. $174=6^3-6^2-6^1=216-36-6=174$
సి. $287=7^3-7^2-7^1=383-49-7=287$
డి. $1=1-1-1=1-1-1=-1$ భిన్నమైనది.

**55. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. స్వేచ్ఛ - సుఖం
బి. స్వతంత్రము - ఆనందము
సి. కోరికలు - బాధ డి. దుఃఖము - బాధ
జవాబు : (సి) భిన్నమైనది. కోరికలు - బాధ సరైనది




## భిన్న పరీక్ష

కాదు. మిగిలిన మూడు సమానంగా జత చేయబడినాయి.

**56. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. బల్బు - ఫిలమెంట్
బి. మోటారుకారు - ఇంజన్
సి. గడియారము - కీ డి. మనిషి - తెలివి
జవాబు : బల్బుకి ఫిలమెంటు, మోటారుకి ఇంజన్, గడియారానికి కీ అనేది ముఖ్యమైనది. (డి) భిన్నమైనది. మనిషికి తెలివికన్నా గుండె అనేది చాలా కీలకమైనది.

**57. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. 9408 బి. 7743
సి. 624 డి. 962
జవాబు :
ఎ.$9408=97^2-1=97x97-1=9409-1=9408$
బి.$7743=88^2-1=88x88-1=7744-1=7743$
సి. $624=25^2-1=25x25-1=625-1=624$
డి. 962 అనేది భిన్నమైనది.
ఎందుకంటే $32-1=32x32-1=961-1=960$ అయితే లెక్క ప్రకారం 962 కాదు.

**58. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. 20,21 బి. 6,8
సి. 7,24 డి. 7,9
జవాబు :
ఎ. 20,21
$20^2=20x20=400$
$21^2=21x21=441$
$20^2+21^2=400+441=841$
841 కి వర్గమూలము చేయవచ్చు.
బి. 6,8
$6^2=6x6=36$
$8^2=8x8=64$
$6^2+8^2=36+64=100$
100కి కచ్చితమైన వర్గమూలము సాధ్యము అవుతుంది.
సి. 7,24
$7^2=7x7=49$
$24^2=24x24=576$
$7^2+24^2=49+576=625$
625కి వర్గము సాధ్యము అవుతుంది.
డి. 7,9
$7^2=7x7=49$
$9^2=9x9=81$
$7^2+9^2=49+81=130$
130కి వర్గమూలము సాధ్యము కాదు. ఇది భిన్నమైనది.

**59. క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. 24,600 బి. 96, 9712
సి. 1,2 డి. 0,0
జవాబు :
ఎ. 24, 600
$24^2=24x24=576+24=600$
బి. $96^2=96x96=9216+96=9312$ కాని లెక్క ప్రకారం 9712. ఇది భిన్నమైనది.
సి. 1,2
$1^2=1x1=1+1=2$ అవుతుంది.
డి. 0,0
$0^2=0x0=0$ అవుతుంది.

**60.క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. 30 బి. 240 సి. 1020 డి. 3115
జవాబు :
ఎ.$30=2^5-2=2x2x2x2x2-2=32-2$ $=$ 30 అవుతుంది.
బి. $240=3^5-3$ $=3x3x3x3x3-3$ $=243-3$ $=240$ అవుతుంది.
సి. $1020=4^5-4=4x4x4x4x4-4=1024-4$ $=1020$ అవుతుంది.
డి. $3115=5^5-5=5x5x5x5x5-5=3125-5$ $=3120$.
కాని లెక్క ప్రకారం 3115. ఇది తప్పు. కావున ఇది భిన్నమైనది.

**61.క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. 45, 112.5 బి. 75, 187.5
సి. 15, 37.5 డి. 66, 175
జవాబు :
ఎ. 45, $112.5=42\times2.5=112.5$
బి. 75, $187.5=75\times2.5=187.5$
సి. 15, $37.5=15\times2.5=37.5$
డి. 66, $175=66\times2.5=165$. కాని లెక్క ప్రకారం 175 ఉంది. కావున ఇది భిన్నమైనది.

**62.క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ.82, 34 బి. 33, 9
సి. 44, 12 డి. 62, 20
జవాబు :
ఎ. 82, 34
$82=(8^2+2^2)/2=(64+4)/2=68/2=34$
బి. 33, 9
$33=(3^2+3^2)/2=(9+9)/2=18/2=9$
సి. 44, 12
$44=(4^2+4^2)/2=(16+16)/2=32/2=16$
కాని లెక్క ప్రకారం 12. ఇది భిన్నమైనది.
డి. 62, 20
$62=(6^2+2^2)/2=(36+4)/2=40/2=20$

**63.క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. 1740 బి. 9282
సి. 15640 డి. 2
జవాబు :
ఎ. 1740
$12^3=12\times12\times12=1728$
$12^3+12=1728+12=1740$
బి. 9282
$21^3=21\times21\times21=9261$
$21^3+21=9261+21=9282$
సి. 15640
$25^3=25\times2\times525=15625$
$25^3+25=15625+25=15650$
కాని లెక్క ప్రకారం 15640. ఇది భిన్నమైనది.
డి. 2
$1^3=1\times1\times1=1$
$1^3+1=1+1=2$

**64.క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ.ఎ బి.ఇ సి. డి డి. కె
జవాబు : ఇచ్చిన నాలుగు అక్షరాలలో (డి) భిన్నమైనది. ఇది ఒంపు (కర్వ్) ఉంది. మిగిలిన ఎ,ఇ,కె అక్షరాలకి ఒంపు లేదు.

**65.క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. 1413, 9 బి. 2221, 7
సి. 6642, 18 డి. 7211, 10
జవాబు :
ఎ. 1413 అంకెలను విడిగా కూడాలి. $1+4+1+3=9$ వచ్చింది.
బి. 2221 అంకెలను విడిగా కూడగా $2+2+2+1=7$ వచ్చింది.
సి. 6642 అంకెలను విడిగా కూడగా $6+6+4+2=18$ వచ్చింది.
డి. 7211 లోని అంకెలను విడిగా కూడగా $7+2+1+1=11$ వచ్చింది. లెక్క ప్రకారం 10 ఉంది. కావున ఇది భిన్నమైనది.

**66.క్రింది వానిలో భిన్నమైనది ఏది?**
ఎ. పి(37) బి. ఎన్(17)
సి. ఆర్ (66) డి. జడ్(40)
జవాబు :
ఎ. పి(37) - ఇంగ్లీష్ అక్షరాలలో 'పి' స్థానం 16
$16=1^2+6^2=1+36=37$.
బి. ఎన్(17) - ఇంగ్లీష్ అక్షరాలలో 'ఎన్' స్థానం 14.
$14=1^2+4^2=1+16=17$.
సి. ఆర్(66) - ఇంగ్లీష్ అక్షరాలలో 'ఆర్' స్థానం 18.
$18=1^2+8^2=1+64=65$
ఇది భిన్నమైనది. లెక్క ప్రకారం ఆర్(66) ఉన్నది.
డి. జడ్ (40) - ఇంగ్లీష్ అక్షరాలలో 'జడ్' స్థానం 26

Dr.M.Reddi Ramu,
Professor
Viswam Engineering
College, Madanapalli



# యువత పోరును విజయవంతం చేద్దాం.. ఎమ్మెల్యే విరుపాక్షి..

**ఆలూరు,మేజర్ న్యూస్ :** విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించకుండా కాలయాపన చేస్తున్న టీడీపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరుతూ ఈ నెల 12న చేపడుతున్న నిరసనకు ప్రతి నియోజకవర్గం నుంచి బాధిత విద్యార్థులు తరలి రావాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పిలుపునిచ్చారు. ఆదివారం ఆలూరు గెస్ట్ హౌస్ లో యువత పోరు పోస్టర్లను విద్యార్థి,యువత విభాగాల సంఘాల నాయకులతో కలిసి గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టీడీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను ఆయా కాలేజీలకు చెల్లించకుండా చేతులు ఎత్తేయడంతో పేద విద్యార్థులు ఫీజులు కట్టలేక పరీక్షలు రాయలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.ఇవన్నీ కూటమి పార్టీలకు కనిపించవని అందుకే ఈ గుడ్డి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఈ నెల 12వ


యువత పోరు గోడపత్రికలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి..

తేదీన యువతపోరుపై నిరసన వ్యక్తం చేసి ఆయా జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించే కార్యక్రమానికి బాధిత విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా ఈ యువతపోరులో భాగస్వామ్యం చేయాలని చెప్పారు. యువతపోరును విజయవంతం చేయడానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని విన్నవించారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు అరికెర వీరేష్, భాస్కర్ నాయుడు,శివ, వెంకటేష్,మల్లికార్జున,రాజు,నాగప్ప,అనిల్, బాబు, రాము తిక్కస్వామి లు పాల్గొన్నారు.

# వృషభరాజముల బల ప్రదర్శన పోటీలకు ఎటువంటి అనుమతులు లేవు

**రూరల్ ఎస్ఐ హరిప్రసాద్**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అహోబిలంలో జరిగే వృషభరాజముల బలప్రదర్శన పోటీలకు ఎటువంటి అనుమతులు లేవని రూరల్ ఎస్సై హరిప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆయన మాట్లాడుతూ మండలం లోనిఅహోబిలం గ్రామంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో 13-03-25 మరియు 14-03-25 తేదీలలో రెండు కేటగిరీలలో వృషభరాజముల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నామని ఆహ్వానితులుగా కార్య నిర్వాహకలుగా బహుమతులు ప్రకటిస్తూ ప్రచారం చేస్తున్నార న్నారు.దీనిపై ఎంతో మంది ప్రజల మనవి మేరకు ఎద్దుల బల ప్రదర్శనలో వేలాది మంది భక్తులు తొక్కిసలాటలు జరుగుటకు అవకాశము ఉన్నందున మరియు వృషభరాజముల బల ప్రదర్శనలో వాటికి బండను కట్టి వాటిని కొరడాలు మరియు చొలకాల్లతో బెదిరిస్తూ సాగే ఈ బండలాగుడు పోటీలకు ఎటువంటి అనుమతులులేవని ఆయనతెలిపారు.ఇలా చేయడం అనేది అనిమల్ కృయాలిటీ యాక్ట్ ప్రకారంనేరం అన్నారు.కావున సుధీర ప్రాంతాల నుంచి అహోబిలం వృషభల బల ప్రదర్శన పోటీలకు వచ్చేవారికి విన్నపం చేస్తున్నామనిఅనుమతులు లేకుండా నిర్వహించే వృషభల బల ప్రదర్శన పోటీలో పాల్గొనడం చట్టపరమైన నేరం అన్నారు. అనుమతులు లేకుండా వృషభల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తే సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జంతువులపై కృరత్వ నిరోధక చట్టం 1960లో పేర్కొన్న సెక్షన్ల ప్రకారం అనుమతులు లేని వాటిపై వృషభల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తే అటువంటి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడును.అహోబిలం బ్రహ్మోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా లక్షలలో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతోపాటు ముందుగానే అహోబిలం ఒక ఫ్యాక్షన్ గ్రామంగా ఉందనికాబట్టి బ్రహ్మోత్సవాలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసుల పైన ఉంది కాబట్టి లా అండ్ ఆర్డర్ సమస్యను రాకుండా చూసుకోవడానికి అనుమతులు లేని వృషభరాజము ల బలప్రదర్శన పోటీలను రద్దు చేస్తున్నామని రూరల్ ఎస్సై హరి ప్రసాద్ తెలిపారు.

# ఆర్టీసీ పదవీ విరమణ ఉద్యోగులకు ఎన్టీఆర్ భరోసా ఇవ్వాలి

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** ఏపీఎస్ ఆర్టీసీలో పదవి విరమణ ఉద్యోగులు 35సంవత్సరాల పాటు అతి తక్కువ వేతనంతో సర్వీసు పూర్తి చేసుకుని పదవి విరమణ పొందిన తరువాత పిఎఫ్ పెన్షన్ నుంచి 2014 ముందు పదవీ విరమణ పొందిన వారికి రూ.1000, రూ.1400లు, ఆతరువాత పదవి విరమణ పొందిన వారికి రూ.2వేలు వస్తున్నదని రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్కు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా మంత్రితో మాట్లాడుతూ ఈపెన్షన్తో భార్యభర్తలు బతుకుట చాలా కష్టంగా ఉందని ఈ వయస్సులో కొంతమంది పిల్లల ఆదరణ లేక చిన్నపనులు చేసుకున్నప్పటికీ బతుకుట భారంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు ఇచ్చే సామాజిక పెన్షన్ కొరకు ప్రయత్నించగా ఆధార్కార్డు నెంబరు కొట్టగానే సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నిరాకరిస్తున్నారని తెలిపారు. గతంలో అనేక మందికి వినతిపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. అయినా ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత బడుగు బలహీన వర్గాలకు అనేక సౌకర్యాలను కల్పిస్తున్నారని మాయందు దయవుంచి మా వినతిని


రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్కు వినతిపత్రం అందజేస్తున్న ఆర్టీసీ పదవి విరమణ ఉద్యోగులు

సీఎం దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి ఫరూక్ను కోరారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర న్యాయశాఖ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ను కలవడం జరిగిందన్నారు. ఈవిషయాన్ని రవాణా శాఖ మంత్రి దృష్టికి, చంద్రబాబు దృష్టికి తీసుకుని పోతామని సానుకూలంగా స్పందించినట్లు సభ్యులు తెలిఆరు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు ఓబులేసు, చంద్రమౌళి, పీఎం గౌడ్, రమణారెడ్డి, బుద్దుడు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా కరడి గుడ్డం మంగమ్మ రథోత్సవం..

మంగమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే విరుపాక్షి...


కరడి గుడ్డంలో ఊరేగుతున్న మంగమ్మ రథోత్సవం

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు మండలం లోని కరడి గుడ్డం గ్రామంలోకొలువైన అవధూత శ్రీ మంగమ్మ అవ్వ రథోత్సవం అశేష భక్తజనుల మధ్య కన్నుల పండుగగా జరిగింది.ఆదివారం సాయంత్రం గ్రామంలో భక్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అశేషంగా తరలి రావడంతో అమ్మ వారి మూల విగ్రహాన్ని రథోత్సవం పై కూర్చోపెట్టి బాణా సంచాల మధ్య రథోత్సవం ఊరేగించారు. అంతకుముందు ఉదయం మంగమ్మ అవ్వ పల్లకోత్సవం లో ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో చాలా మంది అవధూతలు తమ మహిమలతో ప్రజలకు శాంతినిప్రేమానురాగాలను పంచారని అన్నారు. అలాగే మంగమ్మ అవ్వ రథోత్సవంలో సర్పంచ్ సుధాకర్ రెడ్డి,నారాయణరెడ్డిలు పాల్గొని అవ్వకు పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు కారాటే శిక్షణ ఎంతో ఉపయోగకరం



విద్యార్థులకు సర్టిఫికేట్లు ప్రధానం చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** కరాటే శిక్షణ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపినాథ్రెడ్డి అన్నారు. ఆదివారం కర్నూలులోని జొహరాపురంలోని భవిత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సుందరయ్య కరాటే స్కూల్ ఆద్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ నిర్వహించారు. సిఐటియు నగర నాయకులు ఖలీల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపినాథ్ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు విజయ రామాంజనేయులు, స్కూల్ కరస్పాండెంట్ బికె నరేంద్ర, యూనివర్సిల్ కరాటే మార్షల్ ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు టి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువే కాకుండ క్రీడల పోటీలపై ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు కరాటే శిక్షణ ద్వారా శారీరక ధృడత్వం ఏర్పడుతుందన్నారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు,సర్టిఫికేట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో కరాటే స్కూల్ ప్రిన్సిపల్ సుధాకర్, సిఐటియు నగర నాయకులు నాగరాజు,కెవిపిఎస్ నగర అధ్యక్షులు ఆర్ రమణ, సిఐటియు నగర నాయకులు మాసుమ్,డి తిప్పన్న,మద్దిలేటి, అబ్దుల్లా, మాభాష,నాగరాజు,యోబు, మైబు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలుగా శ్వేతారెడ్డి

**కల్లూరు, మేజర్ న్యూస్ :** వైసిపి అనుబంధ విభాగాల రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురా లుగా గాజుల శ్వేతారెడ్డి నియమితులు కావడంతో ఆదివారం మాజీ ఎమ్మెల్యే,నంద్యాల జిల్లా వైసిపి అధ్యక్షులు కాటసాని రాంభూపాల్రెడ్డి, కాటసాని ఉమామహేశ్వరమ్మ దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉలిందకొండ రమణారెడ్డి, అక్కిమి హనుంతరెడ్డి,గోరంట్ల,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కాటసాని దంపతులను సన్మానించిన శ్వేతారెడ్డి

# దండే కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే


కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గంగుల

**ఉయ్యాలవాడ, మేజర్న్యూస్ :** కాకరవాడ గ్రామానికి చెందిన దండే రాజమహేంద్రా రెడ్డి కుమారుడు దండే హరీష్ రెడ్డి 10 రోజుల క్రితం మరణించారు. బిటెక్ చదివి ఉద్యోగ అవకాశాలు రాలేదనే మనస్థాపంతో ఆత్మహత్య చేసుకన్నారు. ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి ఆదివారం గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. గంగుల వెంట వైకాపా మండల కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, నాయకులు గజ్జల కృష్ణా రెడ్డి, చెన్నూరు భాస్కర్ రెడ్డి, పెద్దెమ్మనూరు మాజీ సర్పంచు కసాని ప్రతాప్ రెడ్డి, ఉయ్యాలవాడ సింగిల్ విండో మాజీ చైర్మెన్ బుడ్డా విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# వైభవంగా నెరణికి లింగేశ్వరస్వామి పట్టా దేవర వేడుకలు

★ 18 సామూహిక వివాహాలు..హజరైన ఎమ్మెల్యే విరుపాక్షి



నెరణికి లింగేశ్వరస్వామి దేవుళ్ళు శ్రీరేగింపు దృశ్యం, వివాహాలను నిర్వహిస్తున్న దృశ్యం

**హొళగుంద,మేజర్న్యూస్:** హొళగుంద మండలం నెరణికి గ్రామంలో ఆదివారం నెరణికి లింగేశ్వరస్వామి పట్టాద దేవుని వేడుకలు వైభవంగా జరిగాయి.స్వామి వారికి భక్తులు ప్రత్యేకంగా పూజలు చేసి గ్రామంలో దేవుళ్ళ విగ్రహా మూర్తులను బీరప్ప డోళ్ళు మేళాతాళాలతో ఊరేగింపు చేశారు.గ్రామంలో పండుగ వాతవరణం నెలకొంది.గ్రామంలో కలిసి కట్టుగా వేడుకలను నిర్వహించారు.18 సామూహిక వివాహాలను జరిపించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే విరుపాక్షి హజరై స్వామి వారిని దర్శించుకుని నూధన వధువరులను ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామికి విశేషంగా పూజలు

**హొళగుంద,మేజర్న్యూస్:** హొళగుంద మండలం దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి వార్లకు ఆదివారం భక్తులు విశేషంగా పూజలను చేశారు.స్వామి వారికి ఉదయాన్నే అర్చకులు రుద్రాభిషేకం,బిల్వార్చాన,పుష్పార్చాన, మహామంగళారతి పూజలను చేశారు.అమ్మవారికి కుంకుమ,బండారు అర్చన పూజల చేశారు.భక్తులు మండలం నుండి కాకుండ కర్ణాటక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు చేయించి మొక్కుబడులు తీర్చుకున్నారు.దైవదర్శనం చేసుకున్నారు. దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది.వచిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదం అందించారు.కమిటి సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

సూర్య
సోమవారం | 10 మార్చి 2025

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం

**– రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి**

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాథాన్యం ఇస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి అన్నారు. ఆదివారంనాడు బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో వారు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఒక్క బనగానపల్లె నియోజకవర్గం నుండే కాక నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం మంత్రి బి.సికి వినతీపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాథాన్యాన్ని ఇస్తున్నామని అన్నారు. వచ్చిన అర్జీలలో కొన్నింటికి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వార ఆదేశాలు జారీ చేశారు. అర్జీలన్నీంటిని ఆయా శాఖల అధికారులకు పంపించి వారి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి బి.సి తెలిపారు.


అర్జీలను స్వీకరిస్తున్న దృశ్యం

# పోసాని కృష్ణ మురళీని కర్నూలు సబ్ జైలుకు తరలింపు

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ ః**

గత కొన్ని రోజులుగా పోసాని కృష్ణ మురళి పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలోఆదివారం విజయవాడ నుంచి కర్నూలు సబ్ జైలుకు తరలించారు. వైసిపి హయాంలో చంద్రబాబు,పవన్ కళ్యాణ్‌లను అసభ్య పదజాలంతో దూషించాడని 2024లో పోసాని కృష్ణ మురళీపై రాష్ట్రంలో పలు పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగింది. అందులో భాగంగా ఆదోనిలో కూడా కేసు నమోదు కావడంతో గత వారం ఆయనను కోర్టు ముందు హాజరు పరిచి కర్నూలు సబ్ జైలుకు తరలించారు. అయితే విజయవాడలోని భవాణిపురం స్టేషన్‌లో కూడా ఆయనపై కేసు ఉండడంతో శుక్రవారం రోజు భవాణి పురం పోలీస్‌స్టేషన్‌కు పిటి వారెంట్‌పై తరలించిన పోలీసులు అక్కడ విచారణ జరిపి శనివారం తెల్లవారుజామున తిరిగి కర్నూలు సబ్ జైలుకు తరలించారు. కర్నూలు జిల్లాలోని ఆదోనిలో ఉన్న కేసు సోమవారం బెయిల్‌పై విచారణకు వచ్చే అవకాశం ఉండడంతో కర్నూలు సబ్ జైలుకు తరలించడం జరిగింది.

# బైరెడ్డి చొరవతో ప్రార్థన మందిర స్థల వివాదం పరిష్కారం



**నందికొట్కూరు మేజర్ న్యూస్ :** నందికొట్కూరు పట్టణం మారుతీనగర్ లో ఉన్న హెూలీ తెలుగు బాప్టిస్ట్ ప్రార్థనా మందిరం , బైబిల్ మిషన్ ప్రార్థనా మందిరాల మధ్య చాలా కాలంగా ఉన్న స్థలవివాదం నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర రెడ్డి చొరవతో పరిష్కారం అయింది ఆదివారం రెండు వర్గాల మధ్య సంధి కుదుర్చి పరిష్కరించారు. వివరాల్లోకి వెళితే నందికొట్కూరు పట్టణంలోని మారుతీనగర్ లో ఉన్న 39.66 సెంట్లు స్థలము తమదంటే తమదని హెూలీ తెలుగు బాప్టిస్ట్ ప్రార్థన మందిరం, బైబిల్ మిషన్ ప్రార్థనా మందిరానికి సంబంధించిన వారు వాదిస్తూ వస్తున్నారు. ఈ విషయం పై ఘర్షణలు జరిగి పోలీస్ స్టేషన్ కు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. ఆదివారం వచ్చిందంటే ఎం జరుగుతుందో అని ఆందోళన చెందేవారు. ఈ నేపథ్యంలో ఈ సమస్య పరిష్కారానికి ఇరు వర్గాల వారిని ఆదివారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తన ఇంటి వద్దకు పిలిపించుకొని ఇరువర్గాలతో చర్చించి ప్రార్థన స్థల మందిరం 39.66 సెంట్లలో హెూలీ తెలుగు బాప్టిస్ట్ చర్చి కి 10.సెంట్లు, బైబిల్ మిషన్ మందిరానికి 10 సెంట్లు, మిగతా ఖాళీ స్థలం కమ్యూనిటీ హాల్ కి సంబంధించిందిగా నిర్ణయించారు. దీనికి ఇరువర్గాలు అంగీకరించడంతో స్థల వివాదం పరిష్కారమైంది. గత కొన్ని సంవత్సరాలుగా నాయకుల చుట్టూ, ప్రభుత్వ అధికారుల, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగినా పరిష్కారం కాని సమస్యను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి చొరవతో సమస్య పరిష్కారం అయిందని ఇరువర్గాల వారు ఆనందం వ్యక్తం చేశారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకండి

**ః– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**





కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ ః** జిల్లాలోని రౌడీషీటర్లు నేర ప్రవృత్తికి స్వస్తి పలికి కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవనం కొనసాగించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి ఆదివారం జరిగే రౌడీషీటర్ల కౌన్సిలింగ్‌లో భాగంగా ఎస్పి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని స్టేషన్లలో రౌడీషీటర్లను పిలిపించి ఆయా స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లకు నేర చరిత్ర గల వారికి చెడు నడత కలిగిన వ్యక్తులకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. సత్ప్రవర్తనతో జీవించాలని జీవనోపాధికి రౌడీషీటర్లు చేస్తున్న వృత్తులపై ఆరా తీస్తున్నామన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటే తప్పనిసరిగా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి హెచ్చరించారు.

# బర్రెలు ఢీకొని పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

**– రాకపోకలకు తీవ్ర అంతరాయం**

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండల పరిధిలోని ఆర్‌ఎస్ గాజులపల్లి గ్రామ సమీపంలో గుంతకల్లు నుంచి గుంటూరు వైపు వెళ్తున్న గూడ్స్ రైలు బర్రెలను ఢీకొని పట్టాలు తప్పిన సంఘటన చోటు చేసుకుంది. ఆదివారం గుంతకల్లు నుంచి గుంటూరు వైపు వెళ్తున్న గూడ్స్ రైలు గాజులపల్లి రైల్వే స్టేషన్ దాటి మహానంది రోడ్డును క్రాస్ చేస్తుండగా ఎదురుగా బర్రెలు రావడంతో రైలు ఢీకొంది. ఈ ఘటనలో గూడ్స్‌కు సంబంధించిన బోగీలు అదుపుతప్పి పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో రైల్వే పట్టాల వెంట ఉన్న కంకరరాళ్లు ఎగిరి అక్కడే ఉన్న జెసిబిపై పడటంతో జెసిబి అద్దాలు పగిలాయి. నందిపల్లి గ్రామానికి చెందిన శ్యామ్ అనే యువకుడికి కంకరరాయి తగిలి రక్తగాయం అయింది. విషయం తెలుసుకున్న రైల్వే అధికారులు హుతాహుటీన సంఘటనా స్థలానికి చేరుకుని రెండు జెసిబిల సహాయంతో బోగీలను తొలగించారు. తిరిగి రాకపోకలు సాగే విధంగా హుతాహుటీన పనులు చేయించి రాకపోకలను ప్రారంభించారు. దాదాపు ఆరు గంటల పాటు శ్రమించారు. ఈ సంఘటన వలన మహానంది క్షేత్రానికి కోవెలకుంట్ల వైపు నుంచి వచ్చే దారి మూసుకుపోయింది. తిరిగి రైల్వే అధికారులు మరమ్మత్తులు చేయించడంతో రాకపోకలు ప్రారంభమయ్యాయి.


రైలు చక్రాల కింద ఉన్న బర్రె మృతదేహం


పట్టాలు తప్పిన రైలు

# యువత పోరును జయప్రదం చేయండి – మాజీ ఎమ్మెల్యే

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ, చంద్రబాబు సర్కార్‌పై నిరసన గళం వినిపిస్తూ, వైఎస్సార్సిపి ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదిన కర్నూలులో జరగబోయే యువత పోరును విద్యార్థులు వారి తల్లిదండ్రులు విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పిలుపునిచ్చారు. మద్దికెర మండలంలో తుగ్గలి కృష్ణిగిరి మండల నాయకులు, కార్యకర్తలతో ఆదివా రం సమావేశం నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ యువత పోరు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు జిల్లా నాయకులు, ఎంపిపి, సర్పంచులు, వార్డు మెంబర్లు, వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

# అధికార అండ ..అక్రమాలే అజెండా..

**డోన్ లో ఆ వీఆర్వో రూటే సప'రేటు'**
**ఏ ఎండకు ఆ గొడుగు ఆయన నైజం..**
**నాడు వైసీపీ తో అంటకాగారు..**
**నేడు టీడీపీ చెంతకు చేరారు..**
**రెడ్ బుక్ బదులు రెడ్ కార్పెట్...**

**ఆయన ఒక సాధారణ వీఆర్వో.కానీ ఆయన హంగు ,ఆర్భాటాలు మాత్రం ఒక రాజకీయ నాయకుడిని తల దన్నేలా ఉంటాయి.ప్రభుత్వాలు ఏవైనా సరే ఆయన కోరిన చోటే కొలువు.రెవిన్యూ శాఖ లోని లొసుగులు బాగా తెలిసిన ఆయనకు అధికార పార్టీ అండ దండలు పుష్కలంగా ఉండటంతో ఎక్కడైనా సరే చక్రం తిప్పేది మాత్రం ఆయనే.**

**డోన్ రూరల్ ,మేజర్ న్యూస్:** డోన్ నియోజకవర్గ కేంద్రం లో పని చేస్తున్న ఒక వీఆర్వో తీరు మొదటి నుంచి వివాదాస్పదమే.ఆయన వృత్తి వీఆర్వో అయినా ప్రవృత్తి మాత్రం రాజకీయమే.రాజకీయ పలుకుబడిని అడ్డుపెట్టుకొని తన స్వగ్రామంలో గ్రామ కంఠం భూములను అక్రమంగా అమ్మి సొమ్ము చేసునున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.అంతే కాకుండా ప్యాపిలి మండలం లోని రాచర్ల గ్రామంలో ప్రభుత్వ భూములను తన బంధువులు,రాజకీయ నాయకుల పేర కట్టబెట్టి సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి అమ్మి సొమ్ముచేసుకున్నట్టు వినికిడి.గత వైసీపీ ప్రభుత్వ హయం లో రాజకీయ కార్యక్రమాలలో పాల్గొంటునాడనే కారణంతో సస్పెండ్ వేటు పడి వేరే నియోజకవర్గాల కు బదిలీ అయ్యారు. తమ బంధువులైన అప్పటి ఓ వైసీపీ నేత సహకారంతో వైసీపీలో చేరి ప్రాధాన్యత గల డోన్ నియోజకవర్గ కేంద్రంలో డిప్యూటేషన్ పై విధులు నిర్వహించి క్రమేణా రెగులర్ పోస్టింగ్ దకించుకున్నారు. ఏ ప్రభుత్వం అయినా సరే అందులోని కొంత మంది నాయకుల భూ అక్రమాలకు దారి చూపుతూ స్వామి కార్యం తో పాటు స్వ కార్యాలను కూడా చక్కపెట్టుకుంటారట ఆయన. భూముల ధరలు ఆకాశనంటుతున్న డోన్ పరిసర ప్రాంతాలలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రియల్ వెంచర్ లు ఆయన కు కల్ప తరువు లా మారాయి.పలు అనుమతుల కొరకు తహసీల్దార్ కార్యాలయానికి వస్తే సారు వారిని సంప్రదించి ముడుపులు ముట్టచెప్పాల్సిందేనట.అలా కాకుండా అయితే సదరు ఫైల్స్ ముందుకు సాగవని పలువురు ఆరోపిస్తున్నారు. క్షేత్ర స్థాయి లో ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహించకుండా ఎప్పుడు తహశీల్దార్ కార్యాలయం లొనే తిష్ట వేసుకు కూర్చుంటారు అన్న ఆరోపణలు సైతం ఆయనపై ఉన్నాయి.అయినా సరే ఆయన పై చర్యలు మాత్రం శూన్యం.అంతే కాకుండా డోన్‌లో నాటి వైసీపీ నాయకులు చేసిన పలు భూ అక్రమాలకు సహాయ సహకారాలు అందించారనే ఆరోపణలు సైతం సదరు వీఆర్వో పై ఉన్నాయి.ఏ ఎండకు ఆ గొడుగు పట్టె ముదురు కావడంతో ఎన్నికల ముందే టీడీపీ నాయకుల పంచన చేరి తన స్థానాన్ని పదిలంగా ఉంచుకున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత డోన్ మండలంలో పలువురు విఆర్వో ల బదిలీలు జరిగినప్పటికీ ఆయన మాత్రం తన స్థానం లొనే విధులు నిర్వహిస్తున్నారు.


డోన్ తహశీల్దార్ కార్యాలయం దృశ్యం

**రెడ్ బుక్ బదులు రెడ్ కార్పెట్ :** వైసీపీ ప్రభుత్వ హయాంలో భూ ఆక్రమణలు,అవినీతి ,అరచకాలు చేసిన వైసీపీ నాయకులను,వాటికి సహకరించిన అధికారులను తన రెడ్ బుక్ లో రాసుకొని చర్యలు తీసుకుంటామని చెప్పిన నారా లోకేష్ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత వాటిని క్రమంగా అమలు చేస్తున్నారు. అయితే డోన్ లో మాత్రం నాటి వైసీపీ ప్రభుత్వం లో వైసీపీ నాయకుల భూ అక్రమాల లో కీలక పాత్ర పోషించిన సదరు వి ఆర్ ఓ సారు వారికి మాత్రం ఇక్కడ రెడ్ బుక్ బదులు రెడ్ కార్పెట్ పరిచి మరీ సహకరిస్తున్నారు కొంతమంది టీడీపీ నాయకులు. అప్పటి వైసీపీ నేతల సహకారంతో కొంతమంది టీడీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి వేధించారు. అలాంటిది ప్రస్తుతం జరుగుతున్న వ్యవహారం పై కొంతమంది టీడీపీ నాయకులు సైతం పెదవి విరుస్తున్నారు.